బ్రిటిష్ అమాత్య పథకము లోని రాష్ట్ర వర్గీకరణము

అస్సాం రాష్ట్రపు ప్రత్యేక సమస్యలు

అస్సాము రాష్ట్రము భారతదేశ ప్రాచ్యభాగాన ఏకాంతముగా ఉంటూ ఉంది. దాని చరిత్రయున్నూ మిగతా భారతదేశముతో సంబంధము లేకుండా జరిగిపోయింది. బాహ్య పరిస్థితులతో నిమిత్తము లేకుండానే అస్సాము రాష్ట్రము అభివృద్ధి అయింది. పూర్వము మొగలులు పదేనిమిదిసార్లు అస్సాముమీద దండెత్తి నారు. వారు జయించలేక పోయినారు. 1668 వ సంవత్సరములో మొగలు సేనలను అతిఘోరముగా రామసింగు అనే సేనానాయకుడు అస్సాముమీద నడిపినాడు. ధైర్యసాహసోపేతులయిన అస్సాము వారు ఆ మొగలుసేనను నిగ్రహించినారు. అంతేకాదు అస్సాము సేనానాయకుడు అలిత్ బర్ఫకర్ అనే ఆయన మొగలు సేనలను ధ్వంసము చేసివేసినాడు. అస్సాము పర్వత శ్రేణులతోనూ ఆయాపర్వత శ్రేణులమధ్య విశాలసమ భూములతోనూ ఏకాంతముగా ఉంటూవచ్చింది ఇప్పటికిన్నీ అస్సాము రాష్ట్రము ఆ విధముగానే ఉంది. పర్వత ప్రాంతాలలో ఉంటూ ఉన్న వారి ఆర్థికస్థితియున్నూ విశాలసమ భూములలో ఉన్నవారి ఆర్థికస్థితియున్నూ అవిభాజ్యభావముగా ఉంటూఉంది. అంతేకాదు ఉభయప్రదేశాల పరంపరాగత విజ్ఞానమున్నూ ఒక్కటే. ఆనుపూర్వికముగా వస్తూఉన్న ఆచార వ్యవహారాలున్నూ నిత్యనైతిక జీవితమున్నూ ఇప్పటికిన్నీ చెదరకుండాఉంది ఈ విషయములో భారతదేశములో ఇతర భాగాలకున్నూ దీనికిన్నీ ఏమాత్రము సంబంధమూ లేదు.

ప్రాచ్య పాకిస్తాన్‌లో అస్సామును చేర్చివేయడానికోసము అస్సాము ముస్లిము లీగు నాయకులున్నూ బెంగాలు ముస్లిము లీగు నాయకులున్నూ దుష్ప్రచారానికి మొదలుపెట్టినారు. బెంగాలీ ముసల్మానులు అస్సామును ముట్టడించడానికి ప్రోత్సహించినారు. ముస్లిములీగు బావుటాను అస్సాములో నిలబెట్ట నిశ్చయించినారు. జిన్నా కలలు కటూఉన్న వంగీ ఇస్లామిస్థాన్‌ను స్థాపించ సంకల్పించుకొన్నారు. అస్సాము పరిపాలన ముస్లిము లీగ్ మంత్రివర్గముతో సాగిన రోజులలో ప్రధానమంత్రి సర్ సాదుల్లా సాహెబ్ ముస్లిము జనాభాను అస్సాము రమ్మని ప్రత్యక్షముగా ప్రోత్సాహము చేసినాడు ఆయన ప్రయోజకత్వముతో అస్సాములో ముస్లిము జనాభాను 887 డోకరాల వరకున్నూ పెంచినాడు. ఎంత పెంచినప్పటికిన్నీ ప్రయోజనము లేకుండా ఉంది. అస్సాము పవిత్రపాకిస్తాన్ క్షేత్రము కావడానికి ముస్లిములు 2698 డోకరాలు తరుగుగా ఉన్నారు. ఇంకా పోతే 66.98 డోకరాలు తక్కువగా వున్నారనవచ్చును ఇటీవల బ్రిటిషువారు తయారు చేసిన పథకము ప్రకారము బెంగాలు - అస్సాము రాష్ట్రములు నిర్బంధముగా ఒక వర్గము కావలెనంటున్నారు. ఇందువల్ల 75 డోకరాలు పాకిస్తాన్ ప్రాప్తించినట్లే నని జిన్నా అంటున్నాడు. అస్సాము బెంగాలు రాష్ట్రాలలో పాకిస్తాన్ రహదారి సిద్ధము అవుతున్నదంటున్నాడు జిన్నా.

బ్రిటీషు మంత్రి పత్రయులు ఎన్నెన్ని వాక్యాలలోనో పాకిస్తాన్ సిద్ధాంతాన్ని ఖండించినారు అదినిజమో కాక డబ్బీలో తెలియడములేదు. అయితే రాజ్యాంగవిధాన శాసనశాస్త్రము కోసము భారతదేశపు రెండు పరిహద్దు ప్రాంతాలనూ బి. సి. వర్గాలుగా విడగొట్టివేయడమువల్ల ఆయా ప్రాంతాలమీద అనగా పశ్చిమోత్తర రాష్ట్రములమీదనూ, అస్సాము రాష్ట్రము మీదనూ ఆటంబాంబు వేసినట్లే అవుతుంది. అందులో ప్రత్యేకముగా అస్సాము రాష్ట్రముమీద ఆటంబాంబు వేసినట్లే అవుతుంది.

అస్సాము ముస్లిము అధిక్యము ఏమీ లేని రాష్ట్రము. దానిని బెంగాలు రాష్ట్రానికి అంటగట్ట తలచినారు. అస్సాము బెంగాలు రాష్ట్రాలు రెంటికిన్నీ చారిత్రకముగా రాష్ట్రము అనూచాన విజ్ఞానముతో భాషా ప్రయుక్త రాష్ట్రముగా మారిపోతుందని కూడా నమ్మింది. ఈ విధముగా విశ్వసించడానికి కాంగ్రెసువారు యిప్పటి కప్పుడే చేస్తూవచ్చిన తీర్మానాలే ముఖ్య కారణము.

భారతదేశ స్వాతంత్ర్యానికి బ్రిటిషువారు చేసిన ప్రకటనతో అస్సాము రాష్ట్రము చిందర వందర అయిపోయింది. అస్సాము బెంగాలు వర్గములో డెబ్బయి మంది సభ్యులకున్నూ అస్సామువారు పది మంది మాత్రమే ఉంటారు. బ్రిటిషు పథకము ప్రకారము ఈ రెండు రాష్ట్రాలకున్నూ ఈ దిగువ విధముగా స్థానాలు వచ్చినవి.

రాష్ట్రము	సాధారణ	ముస్లిము	మొత్తము
బెంగాలు	27	33	60
అస్సాము	7	3	10
	34	36	70

ఈ విధముగా ఈ రెండు రాష్ట్రాలనూ ఒకవర్గములో చేర్చేట్లయితే

(హెం. బారువా)

కానీ భాషా విషయకముగా కానీ ఏ మాత్రము సంబంధమున్నూ లేదు. కాకపోతే మాతృదేశ స్వాతంత్ర్యాన్ని రెండు రాష్ట్రాలున్నూ ఒక్కమాదిరిగా కాంక్షించినవి. 1921 వ సంవత్సరము నుంచి కాంగ్రెసు అధ్వర్యాన ఆరంభించిన ప్రతి స్వాతంత్ర్యోద్యమములో అస్సామువారు అత్యంతోత్సాహముతో అత్యంత ధయిర్యముతో పాల్గొన్నారు. 1942 వ సంవత్సరములో వచ్చిన మహావిప్లవములో అస్సాము అగ్రస్థానాన్ని అలంకరించింది.

ఈ స్వాతంత్ర్య పోరాటములలో పాల్గొంటున్నందువల్ల భారతదేశము స్వతంత్రము అవుతుందనిన్నీ, అందువల్ల అస్సాము రాష్ట్రమున్నూ స్వతంత్రము అవుతుందనిన్నీ అస్సాము రాష్ట్రానికి ఉన్న అవకాశాలతో అస్సాము రాష్ట్రము దిన దినాభివృద్ధి అవుతుందనిన్నీ భావించింది. అంతేకాదు భారతదేశ రాజ్యాంగ విధానము నిశ్చయము కాగానే అస్సాము రాష్ట్రము అస్సాము ఆశయాలన్నీ ధ్వంసము అయిపోతవి. అందువల్లనే అస్సాము ప్రధాన మాత్యుడు బార్డోలాయి ఈవిధముగా చెప్పినాడు. "నిర్బంధవర్గీకరణము ప్రజాస్వామికానికి కేవలము విరుద్ధము అయింది అస్సాముతో సంబంధములేని అధికసంఖ్యాకులు అస్సాములో ఎట్లా జీవించవలెనో శాసించడముకన్నా అసందర్భము మరొకటి ఉండదు. 1935 వ సంవత్సరపు శాసనములో చెప్పిన రాష్ట్రీయ స్వాతంత్ర్యానికి ఇది కేవలము విరుద్ధముగా ఉంది"

పాకిస్తాన్ ప్రాంతములోకి అస్సామును పడద్రోయడానికి ముస్లింలీగు వ్యూహాలను అన్నిటిన్నీ అస్సాము ఎదుర్కొన్నది. బెంగాలు రాష్ట్ర జనాభాలో 54 డోకరాలు ముస్లిములు. అస్సాములో సైహాటు జిల్లాను వదిలివేస్తే ముస్లిము జనాభా 20 డోకరాలు.

అస్సాము రాష్ట్రపు పదిమంది సభ్యులలోనూ మగ్గురు ముసల్మానులు. అస్సాము ముస్లిములు ఇంతకాలమును లీగు అనుచరులుగాఉన్నారు అందువల్ల వారు అస్సాము జాతీయాశయాలకు విరుద్ధముగా ప్రవర్తించకతప్పదు. వారు తప్పకుండా హిందూ బెంగాలీ సోదర ముసల్మానులతో చేరుతారు. ఆవిధముగా అస్సాము జాతీయత అంతా భ్రష్టము అయిపోతుంది. ముగ్గురు ముస్లిములున్నూ పోను మిగతా ఏడుగురు సభ్యులలో ఇద్దరు సిల్హెటు జిల్లావారు. ఆ ఇద్దరున్నూ బెంగాలీలతో చేరుతారు. ఇది ఎవరున్నూ కాదనలేరు. అసలు ఆ సిల్హెటు జిల్లాలో ఉన్న ముస్లిములు కానీ హిందువులు కానీ బెంగాలు దేశీయులు. విదేశీ ప్రభుత్వమువారు చేసిన రాష్ట్ర సరిహద్దుల నిర్ణయమువల్ల ఆ జిల్లా అస్సాములో పడిపోయింది

ఇదంతా ఆలోచిస్తే అస్సాము స్థితి మహా దీనముగా ఉంది. రాజ్యాంగ పరిషత్సభ్యులు 70 మందిలోనూ అస్సాము ఆహుతి అయిపోతుంది. అస్థిపంజరపు ఎముకలు రాలిపోయినట్టుగా ఈ పథకమువల్ల అస్సాము రాలిపోతుంది.

వర్గ రాజ్యాంగ విధానము ఏర్పాటు చేసిన తరువాత ఇష్టము లేకపోతే వర్గములో నుంచి విడిబడి పోవచ్చునని మరతు బ్రిటీషు పథకములో ఉంది. సి. వర్గపు రాజ్యాంగచట్టము అంతా ఏర్పడి ఆ రాష్ట్రపు ఆశయాలు లక్ష్యాలు అన్నిభగ్నము అయిపోయిన తరువాత ఆ చట్టములో నుంచి విడిబడడము అసంభవము.

అస్సాంరాష్ట్రి పర్వత ప్రాంతవాసులకున్నూ, సమప్రదేశవాసులకున్నూ సఖ్యము చెక్కుచెదరకుండా ఉంది భారతదేశమునున్నూ అస్సామునున్నూ స్వతంత్రములు అయిన తరువాత కూడా ఈ స్నేహము ఈ విధముగానే వర్ధిల్లుతుంది ఇది నిస్సందేహము. సిల్హెటు జిల్లా అస్సాములో లేకుండా అస్సాము పర్వత ప్రాంతీయులున్నూ సమ ప్రదేశీయులున్నూ ఏకము అయిపోయి ఒక్క రాష్ట్రముగా ఉండవలెనని అస్సాము మహాదాశయము, నిజముగా సిల్హెటు జిల్లా భాషా విషయకముగానూ వైజ్ఞానికముగానూ బెంగాలు రాష్ట్రానికి చెందింది.

ఇప్పుడు అస్సామువారు ఈ కొత్త పథకానికి ఎంతో విచారపడుతున్నారు. అస్సాములో విదేశీ ప్రభుత్వము పోవడమే కాకుండా అస్సామేతరుల ప్రాబల్యమున్నూ పోవలెనని కాంక్షిస్తున్నది అట్లా కాకపోయేట్లయితే అస్సాము భ్రష్టము అయిపోవడము గ్రువము.

వార ఫలాలు

శ్రీ రావినూతల ఆంజనేయులు

[లగ్నఫలములను జన్మలగ్న, చంద్ర (గోచార) లగ్నముల ననుసరించి గ్రహించునది. దశాభుక్తుల ననుసరించి ఫలితములు మారనగును. గాన పరమ ప్రమాణములగ నెంచరాదు]

సెప్టెంబరు 8 వ తేదీ మొదలు 14 వ తేదీ వరకు

గ్రహ స్థితి

రవి, బుధులు (సింహం), కుజుడు (కన్య), గురు శుక్రులు (తులు), శని (కటకం), రాహువు (వృషభం), చంద్రుడు (మకర, కుంభ, మీన, మేషాల్లో), గురు చంద్ర, 8 శనిచంద్ర, 11 బుధచంద్ర 14 కుజచంద్ర (సమసప్తకచలనం) 9 కుజ చంద్ర, గురుచంద్ర, 12 శనిచంద్ర(త్రికోణం) 9 రవి, రాహు, 12 రాహుబుధ శుక్రశని (కేంద్రం). 14 మధ్యాహ్నం 2 గం. 30 ని॥ లకు కుజునికి రాశిచలనం.

ధరలు

ప్రత్తి (జారిల్లా)నూలు - వస్త్రాలు

ఈ వారంలో ప్రత్తిస్పెక్యులేషన్‌లో అత్యంత జాగ్రత్త అవసరం. 11, 12, 13, 14 ల్లో మార్కెట్టు తీవ్రంగా క్రిందికి పడవచ్చు. గమనించియుండండి.

పెండి-బంగారాలు

12, 13 తేదీలు ఇతర తేదులలో అస్థిరమూ.

వాటాలు

మార్కెట్టు అస్థిరమూ. 9, 12 మందీ. 10, 11, 13, 14 తేదీ.

ధాన్యములు - ఆహారవస్తువులు

పొట్టు ధాన్యములకు నిలకడ. నూనె, ఆవిశెలూ, వేరుశనగలూ కొనడం మంచిది. మసాలా దినుసులూ, ఏలకులూ, లవంగములూ క్రమేణా హెచ్చును.

లగ్నఫలాలు

మేషం(అశ్విని,భరణి, కృత్తిక 1 పాదం)

ఈవారంలో 8, 9 ల్లో చిన్న ప్రయాణం, బంధుమిత్ర సందర్శనం, ఉద్యోగ, రాజకీయ వ్యవహారాల్లో ఉత్సాహం, 10, 11 ల్లో వ్యాపార స్పెక్యులేషన్లలో లాభం కలుగుతవి ముఖ్యపరిష్కారాలకూ వ్రాతల ముగింపులకూ, నూతన యత్నాలకూ పై తేదీలలో మేలుగా యుంటవి 12,13 ల్లో సమాజంలో కలహాలూ, ప్రజారోగ్యం, స్పెక్యులేషన్‌లో పొరపాట్లకు వీలుంటుంది. ఇరుగు పొరుగులో కలహాలు ఏర్పడుతవి ప్రయాణానికి 13, 14 లాభకరం. శుభవార్తలు వస్తుంది.

వృషభం (కృత్తిక, 2, 3, 4, రోహిణి మృగశిర 1 2 పాదాలు)

ఈవారంలో 8, 9 ల్లో కొన్ని ఆటంకాలూ, కాలవిలంబం కలిగినా ఉద్యోగ వృత్తుల్లో ముఖ్య కార్యక్రమం ముగించకలుగుతారు. 10, 11 తేదీల్లో ప్రయాణావశ్యకత హెచ్చుతుంది కాని సమాజక సంఘవ్యవహారాలవల్ల ఆపుదల కలుగుతుంది. 12, 13 ల్లో పరిష్కారాలు, వ్యాపార, స్పెక్యులేషన్లూ లాభకరం, వారాంతంలో ఆరోగ్యం సరిగా యుండదు. మొత్తం మీద స్పెక్యులేషన్ లాభించదు. మీ సలహా మిత్రులకు లాభిస్తుంది. 12 శుభవార్త మిత్రసందర్శనం.

మిథునం (మృగశిర 3,4పాదాలు, ఆర్ద్రా, పునర్వసు 1,2,3 పాదాలు.)

ఈ వారంలో 8,9 ల్లో ఆరోగ్యభంగం, 10, 11 ల్లో సమాజకవ్యవహారాల్లో తగాదాలూ కలిగే సూచనలున్నవి. మొత్తంమీద వ్యాపార ఉద్యమ ఉద్యోగపరిస్థితులు యథాతథంగా యుంటవి చెప్పకొనతగిన మార్పులేమీ కన్పించవు.

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3, పాదాలు)

ఈ వారంలో 8, 9 ల్లో వ్యాపార స్పెక్యులేషన్లలో పొరపాట్లూ 10, 11 లలో ప్రయాణావశ్యకతా మిత్రసమాగమం విందుభోజనాలూ కలుగుతవి. 12, 13 ల్లో సామాజిక కుటుంబ వ్యవహారాలలో ఓర్పు చూపడం అవసరం. స్పెక్యులేషన్‌లో పెద్దనష్టానికి వీలుంటుంది. అత్యంత జాగ్రత్తతో నడుచుకోవడం అవసరం. సారస్వత ప్రయత్నం ఫలితానికి వస్తుంది. వారాంతంలో పరిష్కారము లాభకరం.

మీనం(పూర్వాభాద్ర4వ పాదం ఉత్తరాభాద్ర శేషతి)

ఈవారంలో పరిస్థితుల్లో కొంత జాగ్రత్త అవసరం. కుజచంద్రుల సమసప్తకసంచార రెండురాసుల్లో ఒకేపర్యాయంజరగడం గమనించ తగినది ఆరోగ్యభంగం, వ్యాపార స్పెక్యులేషన్లలో ఫలితంవిపరీతంగా యుంటుంది (జనవరికాలంలో ఉపచయ కుజుడు గొప్ప అవకాశాలు కలిగిస్తాడు, కోర్టు వ్యవహారాలు పరిష్కారాలు పైవారానికి మార్చుకోండి. 14 ప్రయాణం శుభవార్త.

సింహం (మఘ,పుబ్బ, ఉత్తర 1 పాదం)

ఈ వారంలో 8, 9 పరిష్కారాలకూ 10, 11 ప్రయాణానికీ, నూతనయత్నానికీ మేలు. ఉద్యమ వ్యాపారాదుల్లో ముఖ్య కార్యక్రమంకూడా ముగించడం అవసరం 12 నుండి కుటుంబ వ్యవహారాలలో పొరపాట్లు కలుగుతవి. ఆరోగ్యంకూడా తృప్తికరంగా యుండదు. మొత్తంమీద పరిస్థితులు ప్రథమంలో ప్రోత్సాహకరంగా కాన్పించి 12 నుండి వెనుకకు తిరుగవచ్చు. సమయానుకూలంగా వర్తించండి

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు హస్త చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో పరిస్థితులు గత వారంలో కన్నా ప్రోత్సాహకరంగా యుంటవి ప్రథమంలో కొంత కాలవిలంబంకలు గవచ్చు. కాని పట్టుదల చూపడంవల్ల క్రమ కలిగినా ఫలితం అందుకుంది. 8-9 ల్లో మనస్సుపై విక్రాంతి యుండదు. 10-11 పరిష్కారాలకూ, 12-13-14 ప్రయాణానికీ, వ్రాతల ముగింపులకూ మేలు. కుటుంబ ఉపయోగానికై వస్త్రాలూ, వింతవస్తువులూ కొంటారు. ఆర్థికంగా క్రమేణ మేలు కలుగుతుంది.

తుల (చిత్త 3,4 పాదాలు, స్వాతి,విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈవారంలో 11 సాయంత్రం వరకూ పరిస్థితుల్లో నిరుత్సాహానికి ఎక్కువ అవకాశం యుంటుంది. ఏది ప్రారంభించపోయినా, అపకటనాలూ, ఆటంకాలూ కలుగుతూయుంటవి. ముఖ్యంగా కోర్టు వ్యవహారాలూ, సారస్వత ప్రయత్నాలూ మానుకోవడం మంచిది. 12 నుండి అన్ని రంగాలలో సుముఖత ఏర్పడుతుంది. 11 వరకూ వెనుకబడినవి. పట్టుదలచూపి సాదించకలుగుతారు వారాంతంలో ప్రయాణం లాభకరం.

వృశ్చికం (విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో క్రూరబలంఅంతా భాగ్యరాజ్యలాభాలలోనే యుండడంవల్ల పరిస్థితులల్లో క్షేమితం ఏర్పడుతుంది. కోర్టు వ్యవహారాలూ, పరిష్కారాల్లూ 8, 9 ల్లో రాజీపడడం మంచిది. ఉద్యోగ నౌకరీల్లో 10 నుండి పై అధికారులతో అభిప్రాయ భేదాలూ, వాగ్వాదం కలిగే సూచనలున్నవి 12, 13 ల్లో ఆరోగ్యం, బాగా యుండదు. 14 నూతనయత్నం లాభకరం. ప్రయాణం ఆగుతుంది. వారాంతంలో లగ్నాధిపతి చలనం గమనించి యుండండి. 14 శుభవార్త.

ధనుస్సు (మూల,పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదం)

ఈవారంలో ముఖ్యపరిష్కారాలూ, వ్రాతలముగింపులూ, ప్రయాణం ఆపుకొని పైవారానికి మార్చుకొనడం అవసరం ఏదిచేయబోయినా అశ్రద్ధికరంగా ముగిసే సూచనలున్నవి. భారీగా స్పెక్యులేషనులలో పోవద్దు. చెనుక చింతించవలసి యుంటుంది. 11, 12, 13 లల్లో విక్రాంతితో మీ లోపాలను గురించి యోచించండి. మూడుమార్గము సుగమంఅవుతుంది. సారస్వతయత్నం కొంత సాగుతుంది.

మకరం (ఉత్తరాషాఢ, 2,3 , 4 పాదాలు శ్రవణం ధనిష్ఠ, 1, 2, పాదాలు)

ఈ వారంలో 8, 9 ప్రయాణానికీ, మిత్రులను కలవడానికీ, 12, 13 పరిష్కారాలకూ, వ్రాతల ముగింపులకూ మేలు. 10, 11 ల్లో కుటుంబ ఆర్థిక పరిస్థితుల్లో ఆశాభంగం. వారాంతంలో సుఖభంగం కలిగే సూచనలున్నవి. మొత్తంమీద వ్యాపార ఉద్యమ ఉద్యోగపరిస్థితులు యథాతథంగా యుంటవి చెప్పకొనతగిన మార్పులేమీ కన్పించవు.

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3, పాదాలు)

ఈ వారంలో 8, 9 ల్లో వ్యాపార స్పెక్యులేషన్లలో పొరపాట్లూ 10, 11 లలో ప్రయాణావశ్యకతా మిత్రసమాగమం విందుభోజనాలూ కలుగుతవి. 12, 13 ల్లో సామాజిక కుటుంబ వ్యవహారాలలో ఓర్పు చూపడం అవసరం. స్పెక్యులేషన్‌లో పెద్దనష్టానికి వీలుంటుంది. అత్యంత జాగ్రత్తతో నడుచుకోవడం అవసరం. సారస్వత ప్రయత్నం ఫలితానికి వస్తుంది. వారాంతంలో పరిష్కారము లాభకరం.

మీనం(పూర్వాభాద్ర4వ పాదం ఉత్తరాభాద్ర శేషతి)

ఈవారంలో పరిస్థితుల్లో కొంత జాగ్రత్త అవసరం. కుజచంద్రుల సమసప్తకసంచార రెండురాసుల్లో ఒకేపర్యాయంజరగడం గమనించ తగినది ఆరోగ్యభంగం, వ్యాపార స్పెక్యులేషన్లలో ఫలితంవిపరీతంగా యుంటుంది (జనవరికాలంలో ఉపచయ కుజుడు గొప్ప అవకాశాలు కలిగిస్తాడు, కోర్టు వ్యవహారాలు పరిష్కారాలు పైవారానికి మార్చుకోండి. 14 ప్రయాణం శుభవార్త.

బీటాకాఫిన్

అన్ని నొప్పులను, జ్వరములను కుదుర్చును

తలనొప్పి, పంటినొప్పి, కాళ్లనొప్పి, నిద్రలేకుండుట, కీళ్ళనొప్పులు, మలేరియా, ప్లీహ బహిష్ఠనొప్పులు, అలసట, వగైరా అన్నిటికి గ్యారంటీగా పనిచేయును వాడుకొను విధము పొట్లములో నుండును.

పొట్లం 3 మాత్రలు 1 అణా.

బీటాలాక్సు

సుఖవిరేచనౌషధము

ఇది చాకలెట్ లేదిమాత్రలు. సుఖవిరేచనము కలిగించి మలబద్ధమును పోగొట్టి మంచి జీర్ణశక్తి నిచ్చును.

పొట్లం 2 బిళ్లలు 1 అణా.

అన్నిచోట్ల దొరకును.

తయారుచేయువారు

BOMBAY TABLET MFG. Co.,
P. O. Box 2092, BOMBAY.

కాసబిన్

ప్రసిద్ధమైన దగ్గు మందు

ఇది

జలుబు, దగ్గు, ప్రారంభదశలోను, ముదిరినను, కొనుకుడికము, న్యూమోనియా, కక్కువాయిదగ్గు, పుబ్బసము తదితర శ్వాస సంబంధమైన జబ్బుల కన్నిటికి అమోఘ చికిత్స.

బెంగాల్ కెమికల్
కలకత్తా :: బొంబాయి.

ఏజంట్లు : ఎన్. దేశాయి గాండక్ అండ్ కో, 41, ఇండియవీధి, మదరాసు.

Edited, Printed & Published by S Sambhu Prasad, at the Andhra Patrika Press, No. 7 Thambu Chetty Street, G. T. Madras.

ఉత్తమ మర్యాదకు మీ స్నేహితులు యోగ్యులు

అది ఏ సందర్భమైనప్పటికీ, టీ గౌరవనీయమైన అతిథిగా వుండగల దనడంలో సందేహం లేదు. ఇద్దరో, ముగ్గురో పాత స్నేహితులు కలుసుకున్న సమయంకావచ్చు లేదా, పాంప్రదాయంప్రకారం జరిగే ఒక కార్యం కావచ్చు. ఏదయినప్పటికీ, అందరికీ టీని యివ్వడం వలన, అది వారి మధ్యనుకు సంతోషం కలిగించగలదని నమ్మవచ్చు.

అనేక విషయాలలో వున్నట్టుగానే, టీ తయారు చెయ్యడంలోకూడా మంచిపద్ధతి, చెడ్డపద్ధతి వుంది. అతిథులు వచ్చినప్పుడు ఉత్తమ పద్ధతులే అనుసరించాలి. అతిథులను సంతోషపెట్ట దలచినవారు, టీని మంచి పద్ధతిగా తయారు చెయ్యడానికి శ్రద్ధ తీసుకోవాలి.

టీ బాగుగా తయారుచేసుకొను విధము

1 టీని కెటిల్‌లో ఉడకపెట్టబడ్డ టీ కాదుటకు టీపాట్ ఉపయోగించండి. 2 పాడి కావున్న టీని చేసినట్లయితే, టీపాట్ వెచ్చగానూ, పొడిగానూ వుండాలి. ఇందువల్ల టీలోని రుచి, సువాసన సరిగా రాగలవు 3. గుర్తెరిగిన టీకోసము న్నూ ఒక టీపాట్ నిండుగా టీ ఆకులు, ఆపైన టీపాట్‌కోసం మరొక టీపాట్ నిండుగా నీళ్లను వేయండి. 4. అప్పుడే సలసల మరిగిన నీటిని మాత్రమే కాచుము - ఇదివరకే కాచిన నీటిని గాని, మరికాసేపటి నీటిని గాని, మరీ ఎక్కువసేపు కాగిన నీటిని గాని ఎప్పుడూ వాడద్దు. నీటిలో బుడగలు వస్తున్నప్పుడు, అది మరుగుతున్న నీరు గాని, అంతకు ముందుగా కాదు. 5. టీ ఆకులపై పూరగు నీటిలో తిరుగుట అధికము అయిందు విమిత్తాలు వ్యర్థపుంటాయి. 6. టీ కాచుతూ వుండగా, అందులో పంచదార గాని, పాలుగాని కలపకుండా కాగిన టీ కప్పులలో, పోసుకున్నప్పుడు మాత్రమే కాటిని కలుపుము.



ఏ సమయమైనా సరే టీ సమయమే

ఇండియన్ టీ మార్కెట్ ఎక్స్‌పాన్ బోర్డువారి ప్రకటన.

TK 250-T6

ఇండియా టీలలో అత్యుత్తమము

లిప్టన్స్

జాకూజా

LTK 81 J

మీ పండ్లకు గిబ్స్ డెంటిఫ్రిస్ నేవాడుడు యేలననగా...

సరియైన సంరక్షణ వలన ఆరోగ్య వంతమైన పళ్లు సిద్ధించును

మసిబొగ్గుతోగాని తదితర మోటుపదార్థములతోగాని మీపండ్లను తోమినచో వాటిపైగీతలువడి అపాయమునకు లోనగుదురు — గీతలు పడిపోయిన పళ్లు త్వరలో శిథిలతనొందును. శిథిలమగుచున్న పళ్లు—చెడిపోయిన పళ్లు—యేవిధముగ మీఆరోగ్యమునకు అపాయము కల్గించునో మీడాక్టర్ మీకుచెప్పగలడు పళ్లుగీతలు పడకుండ నిరపాయముగతోముటకై గిబ్స్ డెంటుఫ్రిస్ ప్రత్యేకముగ తయారుచేయ బడినది గిబ్స్‌నువాడి, సరియైన సంరక్షణ లోనికిమారి, మీపళ్లు ఆరోగ్య వంతముగ నున్నవను నమ్మకముగనుడు; ఇదివిక్రిమి నాశకరమైనది. యింపైన రుచికలది. మరియు మీపళ్లను నిరపాయముగ తోమి తెల్లగనుంచును

గిబ్స్ చాలకాలము వచ్చును.
ఇతర దంతధావన పదార్థములకంటె వెల తక్కువ.
గిబ్స్ పిల్లలకు చాల మంచిది.

గిబ్స్ డెంటిఫ్రిస్

G.D. 15-36 TL

D. & W GIBBS LIMITED, LONDON, ENGLAND